నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

మంగళవారం 3 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 3, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు : 16 PAGES



ఎల్కతుర్తి : స్వశక్తి మహిళలకు రూ. 2కోట్ల రుణాలను అందిస్తున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్

## మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

- అతివల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ పెద్దపీట
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- మహిళా సంఘాలకు రూ. 2కోట్ల రుణాల పంపిణీ

10



పబ్లిక్‌గార్డెన్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి ఎర్రబెల్లి, చీఫ్ విప్ దాస్యం, ఎంపీ దయాకర్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్, కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, గ్రేటర్ కమిషనర్ రిజ్వాన్‌బాషా

# శాంతియుత మార్గం సదా అనుసరణీయం

### అహింసా మార్గంలోనే గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు

- బాపూజీ స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ సాధించారు
- సీఎం వల్లే రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం కల సాకారం
- రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి
- జాతిపిత అడుగు జాడల్లో నడుద్దాం
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- పబ్లిక్‌గార్డెన్‌లో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పించిన ఎంపీ పసునూరి, కలెక్టర్లు, గ్రేటర్ కమిషనర్, కుడా చైర్మన్

12

శాంతియుత మార్గం సదా అనుసరణీయమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, కుడా చైర్మన్ సుందర్‌రాజ్, గ్రేటర్ కమిషనర్ రిజ్వాన్ బాషాతో కలిసి పబ్లిక్ గార్డెన్‌లోని గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాపూజీ స్ఫూర్తితోనే ప్రస్తుత సీఎం, ఆనాటి ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ సాధించారని పేర్కొన్నారు. జాతిపిత అడుగు జాడల్లో నడుస్తూ రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం కలను ముఖ్యమంత్రి సాకారం చేశారని స్పష్టం చేశారు.

- హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 2

# బతుకమ్మ చీరెలు వచ్చేశాయ్..

- ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు
- ఇప్పటికే జిల్లా కేంద్రానికి చేరిన చీరెలు
- 27 రంగులు.. 25 డిజైన్లు
- హనుమకొండ జిల్లాలో 2,87,027 మంది లబ్ధిదారులు
- ఎనుమాముల మార్కెట్ గోదాముల్లో నిల్వ
- త్వరలో పంపిణీ చేయనున్న అధికారులు

2



తెలంగాణ ఆడబిడ్డలు గొప్పగా జరుపుకునే పండుగ బతుకమ్మ. పేద మహిళలు కూడా ఈ పండుగను ఆత్మగౌరవంతో సంతోషంగా జరుపుకోవాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఉచితంగా చీరెలను అందిస్తున్నది. ఈ దఫా 27 రంగులు, 25 డిజైన్లతో చూడ ముచ్చటగా, మరింత మన్నికతో నేసిన చీరెలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. వరంగల్ ఎనుమాముల మార్కెట్ యార్డుల్లో వీటిని భద్రపరిచారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 2,87,027 మంది లబ్ధిదారులు ఉండగా, సర్కారు నుంచి ఆదేశాలు రాగానే పంపిణీ చేస్తామని డీఆర్డీఏ అధికారులు తెలిపారు.

- హనుమకొండ, అక్టోబర్ 2

## రూ.100 కోట్లతో హనుమకొండ బస్‌స్టేషన్ నిర్మాణం

- జీ+2 అంతస్తులు, అత్యాధునిక వసతులు
- 6న పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి కేటీఆర్
- అదే రోజు కాళోజీ ఆర్ట్ గ్యాలరీ ప్రారంభం
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ వెల్లడి

12



మడికొండ : 46వ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

## బైక్‌పై వెళ్లి.. సమస్యలు తెలుసుకొని..

- గ్రేటర్ 46, 64వ డివిజన్‌లో ఎమ్మెల్యే అరూరి రమేశ్ పర్యటన
- రూ.13.25 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- సంక్షేమ ప్రభుత్వాన్ని మరో దఫా గెలిపించాలని పిలుపు
- సుమారు 50 మంది రజకులు బీఆర్‌ఎస్‌లో చేరిక

12



దామెర : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

3

- కాంగ్రెస్, బీజేపీని నమ్మొద్దు
- గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- రూ.3.4కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



ఖానాపురం : ధర్మారావుపేటలో రైతులకు పంట నష్ట పరిహారం చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

3

## నష్టపోయినరైతులందరికీ పరిహారం

- చివరి ఆయకట్టుకు నీరందకపోవడానికి కారణం కాంగ్రెస్సే..
- త్వరలో పాకాల వాగుపై రూ.7కోట్లతో బ్రిడ్జి నిర్మాణం
- నర్సంపేట నియోజకవర్గ రైతులకు పరిహారం చెక్కుల అందజేత
- పెద్ది సమక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరిక